# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

బులెటెన్ - 3  ఫిబ్రవరి 16 - 2012  సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు  వెల. రూ. 2

## ఉపాధిహామీ భారతీయులందర్నీ కూలీలుగా మార్చే పథకం

జాతీయ ఉపాధిహామీ పథకం 2005 క్రింద గ్రామంలో పనిచేయ కలిగే వారందర్కీ కనీసం సంవత్సరానికి 100 రోజులు ఉపాధి కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఈ చట్టంలోని సెక్షన్-2 ప్రకారం పార, పలుగుతో చేసే పనులను గ్రామసభ ద్వారా చేయించి వారి పోస్టాఫీసు ఎకౌంట్లకు నగదు జమచేయబడుతోంది. ఈ పథకం క్రింద సామాజిక పనులు మాత్రమే చెయ్యాలని ఈ చట్టం చెబుతోంది. ఈ చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం ఇందులో చేనేత కార్మికులకు, కుమ్మరులకు, కమ్మరులకు, గీతపనివారలకు, వడ్రంగులకు, మత్స్యకారులకు, పొలంపనివారలకు, చిన్న వ్యాపారులకు, బండ్ల వారికి ఇతర వృత్తి విద్యా నిపుణులకు ఉపాధి కల్పించబడదు. అంటే గ్రామంలోని మట్టిరోడ్లు, మురికి కాల్వలు, చెరువుల్లో నుండి కాల్వలో నుండి పూడిక తీయంచటం మాత్రమే చేయాల్సి ఉంటుంది. ప్రతీ సంవత్సరం సిమెంటు వాడకంతో పనులు అందరికీ కల్పించటం వీలుకాదు. కాని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే మట్టి పనులే, అవసరం ఉన్నా లేకపోయినా మళ్ళీ మళ్ళీ నగదు పంపిణీ కోసం చేస్తున్నట్లు లెక్కలు తయారు చేయాలన్నమాట. ఈ తప్పుడు లెక్కల తయారి ప్రతీ గ్రామంలో ఒక ఉద్యమంగా సాగుతోంది. దీనిలో ఉత్పత్తయ్యే నగదు పంపిణీ కోసం గ్రామాలకు గ్రామాలే కూలీ మనుషులతో మాత్రమే లెక్కల్లో నిండిపోతున్నాయి. వెరసి అందరం మట్టిపని చేసే కూలీల జాతిగా మారే ప్రక్రియ మొదలయ్యింది. భారతీయులంతా ఈ విధంగా మాత్రమే ఎప్పటిలా ఉండాలనే పెట్టుబడిదారీ ప్రపంచీకరణ సమాజం తయారుచేసే మార్పు అమలవుతోంది.

దీనికి ప్రత్యామ్నాయం కోసం లోకవిద్య ప్రపంచం ఒక ప్రణాళికాబద్ధమైన జీవించే హక్కు చట్టాన్ని ప్రతిపాదించింది. ఈచట్టంలో మన తరతరాల విద్యలన్నింటికి ఈవేతన చట్టాన్ని అమలుచెయ్యాలనేదే ముఖ్యోద్దేశం. ఈ చట్టంలో ప్రతీవ్యక్తి తన అభీష్టం మేరకు తనకు వీలైన ఇష్టమైన వృత్తిలో తయారుచేసే ప్రతీ వస్తువునూ గ్రామసభ స్వీకరించి, అందరికీ వేతనాలు చెల్లించాలి. అంటే కమ్మరి ఇనుప వస్తువులు, కుమ్మరి మట్టివస్తువులు, మేదరి పర్యావరణ రక్షణ వస్తువులు, తోలు పరిశ్రమ వారు దేశవాళీ చెప్పులు, వడ్రంగి ఫర్నిచరు, రైతుకూలీ పొలంపని చేసినందుకు వేతనాలు చెల్లించి, ఆవస్తువులను వినియోగించాలని కోరుతోంది. దీనివల్ల మన నిత్యావసర వస్తువులు చౌకగా స్థానికంగా ఉత్పత్తి వినిమయాలు జరుగుతాయి. స్థానిక వస్తువుల వినియోగంతో పర్యావరణ రక్షణ జరుగుతుంది. గ్రామస్థాయిలో సమాజం ఏకోన్ముఖంగా సాగుతుంది. గ్రామప్రాంతం దిగుమతులను ఆపకలుగుతుంది.

ఎప్పుడైతే ఉత్పత్తులన్నీ గ్రామసభ స్వీకరించటాన్కి సిద్ధపడుతుందో ప్రతీవ్యక్తి సామర్థ్యం మేరకు తన మేధస్సును పయోగించి అత్యున్నతంగా తయారుచేసే ప్రయత్నం చేయటంతో స్థానికంగానే పరిశోధనాత్మకంగా ప్రజల అవసరాల మేరకు పశు పాలన, కంపోస్టు ఎరువుతో పర్యావరణ సమతుల్యంతోపాటు అపనమ్మకమైన విత్తనాల స్థానే స్థానికంగా మేలైన వంగడాల నిర్మాణం, పురుగుమందులు, రసాయినక ఎరువుల వాడకం తగ్గటంతో పాటు ఈ మందులు వల్ల వచ్చే వ్యాధులు తగ్గి గ్రామీణ ప్రాంతంలో ఆరోగ్యం బాగుపడుతుంది. ఆత్మహత్యలు తగ్గుతాయి.

స్థానిక వనరులైన కంపోస్టు, గోబర్‌గ్యాస్, సూర్యరశ్మి, గాలిమరలు, సముద్ర అలలు ద్వారా విద్యుత్ ఉత్పత్తి గ్రామసభల ఆధ్వర్యంలో జరిగితే పర్యావరణ రక్షణతోపాటు భూసేకరణ భూతాన్ని పారద్రోలవచ్చు.

స్థానిక గ్రామ పరిశుభ్రత సామాజికపరంగా చేసి, సామాజిక అడవుల పెంపకం ద్వారా కావాల్సిన కలప, కల్లు తయారు చేసుకోవచ్చు, ఈ సమూల మార్పుతో గ్రామ సంపూర్ణ స్వరాజ్యాన్ని సాధించవచ్చని లోకవిద్య ప్రపంచం గాఢంగా విశ్వసిస్తోంది.

నారాయణరావు

**వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.**

## బాలలకు పౌష్టికాహార లోపం - జాతికి అవమానం

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 'నందిఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థ అక్టోబరు నెల 2010 నుండి ఫిబ్రవరి నెల 2011 మధ్యకాలంలో దేశంలోని 6 రాష్ట్రాలలో (బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్) ఎంపిక చేయబడ్డ 100 జిల్లాలలో 5 సంవత్సరాల దిగువ వయస్సుగల 109093 పిల్లల 'ఎత్తు', 'బరువు' కు సంబంధించి జరిపిన సర్వేలలో దిగ్భ్రాంతిని కలిగించే వాస్తవాలు బయటపడ్డాయి. సర్వే రిపోర్టు ప్రకారం 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉండవలసిన బరువుకన్నా తక్కువ, అతితక్కువ 'బరువు' కలిగి ఉన్నారని, అలాగే 59 శాతం పిల్లలలో దేశ నిర్ధారిత వయో ఎదుగుదల స్థాయికన్నా అత్యంత తక్కువస్థాయిలో 'గిడసబారి' ఉన్నారని తేల్చిచెప్పింది. బాలల యీదుస్థితి కారణం 'ఆకలి' అనారోగ్యం, రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన 'ప్రొటిన్' లోపంగా పేర్కొంది. ఈ పౌష్టికాహారలోపం ప్రత్యేకంగా తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన ముస్లిమ్, షెడ్యూల్ కులాలు తెగలలో మిగతా సామాజిక వర్గాలకన్నా ఎక్కువ స్థాయిలో ఉన్నట్లు గుర్తించింది.

దళిత, గిరిజన, బలహీన, మైనారిటి వర్గాల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజాసంక్షేమ ప్రభుత్వం పేరిట 'కార్పొరేట్' ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రస్తుత యు.పి.ఎ. ప్రభుత్వ 'ముసుగు'ను ఈ రిపోర్టు లాగివేసి దాని నిజ స్వరూపాన్ని ప్రజలకు బహిర్గతం చేసింది. నిజానికి ఈ రిపోర్టు యు.పి.ఎ. పనితీరుకు చెంపపెట్టు. 'నందిపౌడేషను'వారి 'ఆకలి-పౌష్టికాహారలోపం' రిపోర్టు విడుదల సందర్భంగా ప్రధాని వైఫల్యాలకు కారణాలను వెదకుతూ "తల్లులు పుట్టిన బిడ్డలకు మొదటి ఆరునెలలు అత్యంత రోగనిరోధకశక్తి కలిగిన 'చనుపాలను' బిడ్డలకు యివ్వడం లేదనే సాకును చూపడం అవాస్తవం. నిజానికి నందిఫౌండేషన్ వారు సర్వేలో చెప్పినట్లు ఆరు నెలల లోపు పిల్లలకు 58% తల్లులు పాలుకు బదులు నీరుపట్టిస్తున్నట్లు చెప్పింది నూటికి నూరుపాళ్ళు నిజం. ఎందుకంటే అత్యంత అల్పాదయ వర్గాల వారైన వీరు తమ బిడ్డలకు 'డబ్బాపాలు' అందించే స్తోమతతో ఉండరు. ప్రకృతి నిర్ధేశించిన జీవన విధానమే కాని ధనిక ఉన్నత వర్గ స్త్రీలవలె వీరికి 'అందం' నిలుపుకోవాలనే భావన అసలే ఉండదు. వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. "గర్భవతులైన స్త్రీలకు" 'ప్రొటిన్', 'విటమిన్', 'మినరల్స్'తో కూడిన సంపూర్ణ ఆహారం అత్యావశ్యకం. అది తల్లికే గాక కడుపులో పెరుగుతున్న బిడ్డకు అవసరం. అలాగే పుట్టినప్పటి నుండి ఒక సంవత్సరంలోపు పిల్లల ఎదుగుదల మిగతా అన్ని జీవ దశలకన్నా ఎక్కువ కాబట్టి వారి ఆహార అవసరత ఎక్కువగా ఉంటుంది. రోగనిరోధక శక్తితో బాటు సంపూర్ణ పోషకాహారంగా గుర్తింపబడిన తల్లిపాలు బిడ్డకు యివ్వడం జరిగినా సరియైన పోషకాహారం తీసికోని తల్లుల నుండి బిడ్డలకు లభించేది 'అజాగళ'స్తనమే. అందుకే ఆకలై ఏడ్చే బిడ్డకు నీళ్ళు పట్టించడం.

మనకు ఉండటానికైతే స్త్రీ, శిశు ఆరోగ్యపథకాలు కేంద్ర, రాష్ట్రాల స్థాయిలలో లెక్కకు మించి ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య, పౌష్టికాహార పర్యవేక్షణ సంస్థలు తమ నివేదికల ద్వారా పలుమార్లు బాలల పౌష్టికాహార లోపం గురించి ప్రభుత్వ దృష్టికి తేవడం, ఆ విషయమై 1993లో జాతీయ పౌష్టికాహార విధాన ప్రకటన, 1995లో ప్రకటించబడ్డ జాతీయ పౌష్టికార అమలు పథకం ఆచరణలో చిత్తశుద్ధి లోపంవల్ల కేవలం కాగితాలకే పరిమితమైంది. 1975 నుండి అంతర్జాతీయ సహకారంతో దేశంలో నడుపబడుతున్న సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐ.సి.డి.ఎస్) ద్వారా పిల్లలకు అనుబంధ పౌష్టికాహారం యివ్వడం జరిగినా 'అసలు లేని కొసరు'లా పరిస్థితిలో మార్పేమీ లేదు. పోషకాహారాన్ని అందించడంలోనే సరికదా, పోషకాహార పరిజ్ఞానాన్ని, చైతన్యాన్ని అందించడంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా విఫలమయ్యాయి. అంగన్‌వాడీల పనితీరు కూడా అంతత మాత్రమేనని తేలిపోయింది.

భారతదేశంలో రైతులు, చేతివృత్తులవారు, యితర లోక విద్యాధరులు, వ్యవసాయ కూలీలు, ధృడకాయులుగా తగిన ఎత్తు కలిగి తమ పనులను సహజ విజ్ఞానంతో నిర్వహించుకునే వారు. శీతోష్ణస్థితులకు అనుకూలంగా తమ ఆరోగ్యానికి ఏ ఆహారం మంచిదో వారికి అనుచానంగా తెలుసు. వారు తల్లిపాలు తప్ప, డబ్బాపాలు ఎన్నడూ ఎరుగరు.

హరిత విప్లవం, వ్యవసాయరంగంలో నిర్బంధంగా ప్రవేశపెట్టబడిన వ్యాపార దృక్పథం అనుచానంగా అమలులో ఉన్న ఆహార భద్రతకు గొడ్డలి పెట్టుగా పరిణమించాయి. సాంప్రదాయ పంటల స్థానంలో వ్యాపార పంటలు ప్రవేశించాయి. అధిక దిగుబడుల పేరుతో అధిక మోతాదులో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం ద్వారా దిగుబడి అయిన ఆహార ఉత్పత్తులలో పోషక విలువలు అంతరించి పోయాయి. యిక సంపూర్ణ పోషకాహారం 'మిధ్య' కింద మారిపోయింది. యీ అనర్థమే నేటి ఈ దుస్థితికి మూలకారణం. ఒకప్పుడు ఆరోగ్యానికి రక్షణగా ఉన్న రాగి, సజ్జ, జొన్నవంటి ఆహార ధాన్యాలను 'నాగరికత' పేర ప్రజలు దూరం చేసుకున్నారు. సేంద్రీయ ఎరువులతో పండించిన ఆహార ధాన్యాలు, కూరగాయలు, పండ్లు తిన్న రోజులలో ప్రజలకు అంతుపట్టని రోగాలు, పోషకాహారలోపాలు తెలియవు. ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యవసాయ రంగం, వ్యాపార రంగంగా మార్పుచెంది విపరీతంగా పెరిగిన ఆహార ధాన్యాల ధరలను, కొనుగోలు శక్తిలేని ప్రజానీకం భరించే స్థితిలో లేరు. వాళ్ళకు సంపూర్ణ పోషకాహారం 'ఎండమావి' మాత్రమే- పర్యవసానంగా ఒకప్పుడు, ధృడంగా, ఎత్తుగా, చరుకుగా ఉన్న దేశ ప్రజలు ముందు తరాలలో, బుద్ధి మాంద్యం, మరుగుజ్జు తనంతో బ్రతకవలసిన పరిస్థితి అత్యంత విచారకరం, దయనీయం.

దేశంలో 42% ఐదేళ్ళలోపు పిల్లలు పోషకాహార లోపంతో ఒకపక్క రోగగ్రస్తమవుతుంటే, మరుగుజ్జులుగా మార్పుచెందుతుంటే మరొకపక్క దేశం వెలిగిపోతుందంటూ, జాతీయ స్థూలాదాయం సంవత్సరం సంవత్సరం పెరిగిపోతుందంటూ, సెల్‌ఫోన్ల వినియోగం, విదేశి మాల్స్ ప్రవేశం, గోల్ఫ్ కోర్టులను కార్లరేసులను అభివృద్ధి నమూనాలుగా చూపిస్తున్న పాలక వర్గ నాటకాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యిక ప్రజా సమస్యలను ప్రతిబింబించాల్సిన పత్రికలు రాజకీయ పార్టీలకు 'బాకాలు'గా మారి ప్రజాభిప్రాయాల్ని సదరు రాజకీయ పార్టీల వ్యూహాలకు అనుగుణంగా మార్చే 'ఎల్లో జర్నలిజాన్ని' పెంచి పోషిస్తున్నాయి. టి.విల సంగతి సరేసరి. ఏ సినిమాకు ఎక్కువ కలెక్షన్లు అనే చర్చలు, కనీస రాజకీయ పరిజ్ఞానం లేని వ్యక్తులతో చర్చాగోష్టులు, నారదసంవాదాలు, సినిమా వార్తలు, వాణిజ్యప్రకటనలకే పరిమితమయ్యాయి. భావిభారత పౌరుల దుస్థితిగాని, దేశ ప్రజలు నిర్వీర్యమవుతుండంగాని ప్రచార సాధనాలు చూడలేకపోతున్నాయి. దేనికైనా లాభం ఉండాలి మరి.

(3వ పేజి చూడండి)

# లోకవిద్య కోణంలో తెలంగాణా ఉద్యమ మూలాల పరిశోధన

నేటి పది జిల్లాలతో తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కావాలని కొన్ని శతాబ్దాలుగా నైజాం పరిపాలనలో తెలుగు మాట్లాడే ప్రాంతం కోరుతోంది. ఈ ప్రాంతంలో నివశించే ప్రజలను ప్రధానంగా మూడు భాగాలుగా చేయవచ్చు. 1. గిరిజనులు (లంబాడా, గోండ్లు, కోయలు, కొండరెడ్లు తదితరులు) 2. షెడ్యూలు కులములు (మాదిగ, మాల, రెల్లి, మొదలయినవారు) తోపాటు దక్కన్ ముస్లింలు. వీరిలో అత్యధికులు స్థానికంగా ఇస్లాం మతం పుచ్చుకున్నవారే. వీరితో పాటు కొద్దిమంది శక్తివంతమైన రెడ్లు, వెలమలు, స్థానికులతో మమేకమైనప్పటికి నిజాంతో పాటు స్థానికుల నుండి సంపదను దోచేవారని నానుడి. ఈ తెలంగాణా ప్రాంతమంతా సుమారు క్రీ.శ. 1300 దాకా కాకతీయుల పరిపాలనలోను తరువాత బహ్మనీయులు, కుతుబ్‌షాహీలు, మొగలుల పరిపాలన క్రీ.శ. 1700 దాకా ఉంది. ఆ తరువాతే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసేదాకా 1948 వరకు అసాఫ్‌జాహీలు పరిపాలించారు. ఈ 600 సంవత్సరాలలో కాకతీయుల పరిపాలన తరువాత తెలంగాణా ప్రజల ప్రత్యేకత కోల్పోలేదు. 1956లో తెలుగు మాట్లాడే ప్రాంతాలన్నిటితో కలిపి ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేయడం జరిగినా, భారతదేశపు బయట ఉన్నా అంతర్భాగమైనా తమ ప్రత్యేకతను కాపాడుకున్నారు. ఈ ఉద్యమంలో ఉద్యోగాలలో అవకాశాలలో, పెట్టుబడులతో, అభివృద్ధిలో అన్యాయం జరిగిందని చెప్పేవారు ప్రపంచీకరణ నేపథ్యంలో నూతన ఆర్థిక విధానంలో విపరీతంగా బలపడుతున్న పాశ్చాత్య నాగరికత విలసిల్లుతున్న హైదరాబాద్‌తో చూస్తే విశాల తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి లేదనే విషయం కనబడుతుంది. ఉద్యమ నేటి దశలో ఆత్మగౌరవం అనే మాట ఎక్కువగా వినబడుతోంది. దీనికి ముఖ్యకారణం తమ వృత్తి కార్యకలాపాలలో మునిగితేలే, గౌరవప్రదంగా బ్రతికే తెలంగాణా లోకవిద్య సమాజం వారి వృత్తుల గౌరవాన్ని, ఉద్యోగాలను, సాంస్కృతిని, చిన్నచూపు చూస్తూ పారిశ్రామిక, సేవారంగంలో పనిచేసే వారికి యిచ్చే వేతనాలతో కూడిన గౌరవాన్ని కోరుకోవడమే.

**లోకవిద్యాధరుల అవమానాలు**

నేటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులు వెన్నుముకగా నిలుస్తున్నారు. ఈ ఉద్యమానికి ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు పెట్టని కోటలై, న్యాయవాదులు, మేధావులు, ఉద్యమాన్ని పరిపుష్టం చేశారు. ఉద్యమిస్తున్న విద్యార్థుల్లో వెనుకబడిన, షెడ్యూల్ తెగలు, షెడ్యూలు కులాల నుండి వచ్చిన గ్రామీణ పేదప్రజల కుటుంబాల సభ్యులు ముందు భాగాన నిలబడ్డారు. వీరంతా తరతరాల నుండి వస్తున్న వృత్తి విద్యా కుటుంబాల నుండి గౌరవ ప్రదమైన ఇతర అభివృద్ధి చెందే ఆర్థిక బలం పొందే పారిశ్రామిక, సేవారంగాలవైపు తమవాటాకోసం ఈ కొత్త విశ్వజనీన ప్రపంచీకరణ నేపథ్యంలో భవిష్యత్‌ను నిర్మించుకోవటానికి ఈ అభివృద్ధి నమూనా వైపు అడుగులు వేస్తున్నారు.

ఈ ప్రాంతంలోని గిరిజనేతరులు శతాబ్ధాలుగా మెట్ట వ్యవసాయం, చేనేత, కుమ్మరి, కమ్మరి, గీత, మత్స్య వృత్తులతో పాటు, చిన్నవ్యాపారాలతో గౌరవప్రదంగా జీవించేవారు. ఈ వృత్తులలో ఉన్నవారు అందరినీ నేడు అప్పులలో మునిగిపోవటానికి, అగౌరవానికి గురికావటానికి, ఆత్మగౌరవం కోసం ఆత్మహత్యలకు ప్రేరేపించింది, నూతన ఆర్థిక విధానమే. పోయిన రెండు దశాబ్దాలు ఈ ప్రాంత చరిత్ర అంతా రైతుల మరియు చేనేత కార్మికుల ఆత్మహత్యలే. చిన్న వ్యవసాయదారులు, చేనేత రంగంవారు, కుమ్మర్లు మొదలైన వారంతా జాతీయ ఉపాధిహామీ పథకంలో తమ విద్యను వదిలిపెట్టి పార, పలుగు పట్టడం వైపు నెట్టివేయబడ్డారు. ఈ వృత్తి విద్యలోని పెద్దలు తమ పిల్లలకు ఆ వృత్తి విద్యలవైపు చూడకుండా కట్టుదిట్టం చేసే పరిస్థితి రావటానికి కారణం వారి జీవితాలు అప్పులతో, అగౌరవాలతో కృంగిపోవటమే. ఈ కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థుల నేటి అభివృద్ధి నమూనాలోనే తమ భవిష్యత్‌ను ఉద్యోగాలను చూస్తున్నారు. దీనితోపాటు వీరి ఆచార, సాంస్కృతిక వ్యవహారాలు ఈ నూతన సమాజంలో నిరాదరణకు గురౌవటంతో పాటు తెలంగాణేతరుల ద్వారా కళ, నాటకం, సినిమాలు మొదలగునవి గౌరవింపబడటం స్థానికులకు అవమానంగా తోచటం ఆత్మగౌరవ నినాదానికి బీజం వేసింది. తమ ఆచార, సాంస్కృతిక వ్యవహారాలు ప్రత్యేక రాష్ట్రంలోనే కాపాడుకోగలమని ఆత్మగౌరవం నినాదం ముందుకు వచ్చింది.

దక్కన్ ముస్లింలు ప్రజలలో సుమారు పదిశాతం, బహ్మనీయ పాలనలో ఇరాన్ నుండి వచ్చిన షియాల, కుతుబ్‌షాహి ఇరానీయన్, ఆఫ్ఘాన్, మొగల్ సున్నీల పాలనతో పాటు ఆసఫ్ జాహీల పరిపాలనతో అనేకమంది ప్రజలు మతం మార్చుకున్నారు. వీరిదొక ప్రత్యేకమైన భాష ఉర్దూ, తెలుగు, కన్నడ, మరాఠి, మిశ్రమంగా దక్కన్ భాష పశ్చిమాసియా నుండి వచ్చిన పాలకుల నిరాదారణకు గురైయింది. ఈ మహ్మదీయులలో ఎక్కువ శాతం మంది చేనేత, చాకలి, కటిక మరియు ఫకీరు మొదలైన లోకవిద్యకు సంబంధించిన వెనుకబడిన మరియు దళిత వర్గాలకు చెందినవారే. ఒకప్పుడు గౌరవ ప్రదంగా జీవించినవీరు లక్నో, ఢిల్లీ, భోపాల్, నుండి వచ్చిన సాటి మహ్మదీయ, మరియు ఉత్తర భారతం నుండి వచ్చిన బ్రాహ్మణ, క్షత్రియ వర్గాల వారు ఆసఫ్‌జాహీ పరిపాలన వర్గంలో చేరిపోయి స్థానిక ప్రజలను చిన్నచూపు చూడడం మొదలైంది. అప్పుడే 1895లో 'ముల్కీలీగ్' పేరిట స్థానిక ప్రజల వృత్తుల అవసరాలను కాపాడటానికి 'ముల్కీ రూల్స్' రావటానికి తోడ్పడింది. ఈ 20వ శతాబ్దపు నూతన విద్యా విధానం ఆర్థిక విధానం, నూతన సంస్కృతులు లోకవిద్యలో పనిచేసే నిపుణులు, అర్ధనిపుణులను డ్రైవర్లుగాను, మెకానిక్‌లుగాను, రొట్టెలు తయారుచేసేవారిగాను, టీదుకాణాలు లేదా చిల్లర వ్యాపారులు చేసేవారిగాను మార్చేసాయి. వీరి భాష, కళలు, జీవన విధానం ప్రభావాన్ని కోల్పోయి దారిద్ర్యంవైపు నెట్టబడ్డాయి. ఆత్మగౌరవం నినాదం వీరిని కూడా ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వైపు నడిపిస్తోంది.

**కొత్త అభివృద్ధి నమూనాలో గిరిజనుల, దళితుల, ముస్లింల ఇతర వెనుకబడిన తరగతుల వారి పనికి రాని నైపుణ్యత మరియు శిక్షణ కూలీలుగా మారుస్తోంది.**

షెడ్యూల కులముల, తెగల మరియు వెనుకబడిన తరగతులలో చదువుతున్న వారి సంఖ్య 50 శాతానికి మించదు. చదువుతున్నవారంతా తెలుగు మాధ్యమంలో ప్రాధమిక సౌకర్యాలు లేని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజిల్లో పెద్దగా నైపుణ్యంలేని ఉపాధ్యాయులచేత నడపబడే పాఠశాలల్లోను కాలేజిల్లోనూ చదివారు. వీరిలో సుమారు 20 శాతం మంది ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువాపేసి ఏదో విధంగా జీవితాన్ని నెట్టుకొస్తున్న వారే ఎక్కువ. సంఖ్యాపరంగా విశ్వవిద్యాలయాల్లో వీరిసంఖ్య ఆశాజనకంగానే ఉన్నా తరతరాలుగా ఉన్న లోకవిద్యలో స్థానం దొరకక ఆంగ్ల మాధ్యమంలో ఇతర వర్గాలతో పోటీలో వెనుకబడి నూతన ఆర్థిక వ్యవస్థలో స్థానం, భరోసాలేని వ్యవస్థలో నిరాశ నిస్పృహలతో మరిన్ని రాయితీలు కోరుతూ (తెలంగాణా ప్రాంతపు ఎస్.సి. రిజర్వేషన్లలో ఎ.బి.సి.డి వర్గీకరణ అడిగే వారు ఎక్కువ, ముస్లిం విద్యార్థులలో రిజర్వేషన్లు అడిగేవారు ఎక్కువే) ప్రాంతాలవారి కోటాలతో సంతృప్తి చెందక ప్రత్యేక తెలంగాణంలో వారి భవిష్యత్ చూస్తున్నారు. ఉర్దూ, తెలుగు మాధ్యమాలలో చదువు నేర్చుకుంటున్న సమయంలోనే సర్కారు, రాయలసీమ వారు మద్రాసు ప్రెసిడెన్సీలోనే ఆంగ్ల విద్యతో పాటు చదువుతున్న వారిలో పాశ్చాత్య నాగరీకత, జీవన విధానాలు అలవాటుగా ఉండేవి; భారతదేశంలోనే అత్యంత పురాతనమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దళితుల, వెనుకబడిన తరగతుల వారి సంఖ్య అత్యల్పం. తరతరాలుగా వెనుకబడిన ఈ వర్గాలవారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా తమకొచ్చిన అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోలేక పోయారు. 1956 నుండి పాశ్చాత్యీకరణమీద ఆధారపడిన పారిశ్రామికీకరణ, వ్యాపార, వాణిజ్య, రాజకీయాలు లోకవిద్యతో ముడిపడిన వీరి జీవితాలమీద ప్రభావం చూపలేకపోయాయి. నూతన అభివృద్ధి విధానంలో స్థానం సంపాదించలేని ప్రతివర్గం, ఈ ఉద్యమం వెనుక మోహరించారు. ఇంతేగాకుండా 1990 నుండి నూతన ప్రపంచీకరణ వాణిజ్య, వినమయ విధానాలు, వృత్తి విద్యలలో ఉన్నవారినందర్నీ, పీకలలోతు అప్పుల్లో ముంచేసింది. ఆంధ్రప్రదేశ్ వాతావరణంలో 1983లో మొదలైన ఆత్మగౌరవ నినాదంతోపాటు ప్రచార సాధనాల ద్వారా లోకజ్ఞానం సంపాదించిన లోకవిద్యాధరులందరూ ఈనాడు ఆత్మగౌరవ నినాదాన్ని తలకెత్తుతున్నారు.

**నూతన ఆర్థిక విధానం, ప్రపంచీకరణ అవసరాలు :**

తరతరాలుగా వస్తున్న వృత్తి విద్యలలో సామాజిక అవసరాలమేర స్థానికంగానే పండించటం, తయారు చేయటం, పంపిణీ చేయటం, అనే వ్యవస్థలో అందరికీ ఏదో ఒక పని దొరికేది. కొంత ఆర్థిక తారతమ్యాలున్నా వెలివేతకు గురికాలేదు.

కొన్నిచోట్ల దళితులు, గిరిజనులు తప్ప అందరూ ఒక సుహృద్భావ వాతావరణంలో జీవించేవారు. ఈ నూతన ఉత్పత్తి, వినమయ విధానం అందరికీ కొత్తదవటం, ఏమేరకైనా దళితులకు, గిరిజనులకు అందులో స్థానం దొరకడంవలన గౌరవింపబడటంతో దళితులు, గిరిజనులు ఈ కొత్త ఆర్థిక నమూనాను కొంత మేరకు ఆహ్వానించిన మాట నిజమే. కాని ఈనాడు వారుకూడా తమ ఆవాసాల నుండి గెంటివేయబడుతూ, ఈనూతన వ్యవస్థలో చోటుదొరకని దారిద్ర్యానికి గురౌవుతున్నారు. మెట్ట వ్యవసాయదారులు, చేనేత ఇతర వృత్తికారులు ఈ నూతన వ్యవస్థలో సుమారుగా నిర్మూలింపబడ్డారంటే అతిశయోక్తికాదు. నూతన వంగడాలను, పురుగుమందులను, ఎరువులను, భూగర్భ జలాలతో పెద్ద పెట్టుబడి పెట్టగలిగే వారు మాత్రమే నూతన వ్యవసాయ విధానంలో కొత్తలో బాగుబడినా నేడు అప్పులవైపు తరమ బడుతున్నారు. పాత వ్యవసాయ విధానాలకు తిలోదకాలు యిచ్చిన వారు ముందు నుయ్యి వెనుకగొయ్యి సంకటంలో పడ్డారు. వ్యవసాయ ఖర్చులు పెరుగుతుండగా ఉత్పత్తిధరలు నిలకడగా ఉండి అప్పుల్లో కూరుకుపోయిన సుమారు 10వేల మంది రైతులు రెండు దశాబ్దాలలో తెలంగాణంలో ఆత్మహత్యలు చేసుకున్నారు. సమాజానికి కావలసిన పంటలు నిర్ధారించి దానికి కావలసిన వంగడాలు సేకరించిదాచి, పంటమార్పిడి పద్ధతులను పాటించి, స్థానిక వనరులతో పురుగులను నిర్మూలించి స్థానికంగా సమాజాన్ని కాపాడే రైతు ఈనాడు ఏ పంట పండించాలో ఏమేరకు ఏమి చెయ్యాలో, ఏ పురుగు మందులు వాడాలో ఇంకొకర్ని అడిగి చెప్పినట్టు చేసే సాధారణ కార్మికుడి స్థాయికి నెట్టివేయబడ్డాడు. వృత్తికారులలో ముఖ్యంగా చేనేత వర్గంవారు కొన్ని దశాబ్దాలు పోరాడినా పవర్‌లూమ్స్, జెట్‌లూమ్స్, కృత్రిమదారాలు కుంచుంచుకుపోయే మార్కెట్లతో దివాళాతీసి ఆత్మహత్యల వైపు పరుగులు పెడుతున్నారు. వర్షాభావ పరిస్థితి, అధిక వర్షాలు, అప్పులు అనిశ్చత మార్కెట్లు యివన్నీ కూడా లోకవిద్య సమాజంతో పాటు వారి సాంఘిక విలువలను కూడా నాశనం చేశాయి. పట్టణ ప్రాంతపు కూలీలవలె గ్రామీణ ప్రాంతపు ఉపాధిహామీలో కూలీలుగా మారుతున్నారు. వీరంతా తమ పూర్వ వైభవాన్ని ప్రత్యేక తెలంగాణతో దొరుకుతుందని ఆశిస్తున్నారు. అందరికీ విశ్వవిద్యాలయ డిగ్రీలతో శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు దొరుకుతాయని, ఇల్లు, వాకిళ్ళతో పాటు వారి పిల్లలకు సరైన చదువు, శాశ్వత వైద్య సదుపాయం, చివరి రోజుల వరకు ప్రభుత్వ పెన్షన్ దొరుకుతాయని యువత గాఢంగా విశ్వసిస్తున్నది. ముల్కీ నిబంధనలు, పెద్దమనుషుల ఒప్పందం, ఆరు సూత్రాల పథకం, 610 జీవో మొదలైనవి తెలంగాణా యువతకు ఆశ కల్పించే ప్రభుత్వ విధానాలే. దీనికి తోడు షెడ్యూలు కులాల, షెడ్యూల తెగల, వెనుకబడిన తరగతుల వారి రిజర్వేషన్లు, ఈ రోజు యువత అంతాకూడా ఇతర ప్రాంతాల వారే ఈ రాయితీలు అనుభవిస్తున్నారని ప్రత్యేక తెలంగాణాలో మాత్రమే అందరికి ఉపాధి దొరికి గౌరవ ప్రదంగా జీవించే అవకాశం లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.

ఎంతో కాలంనుండి తెలంగాణాలో భూస్వాములు, వర్తకులు హైదరాబాద్ పాలకుల తాబేదార్లుగా వారి పనులు చక్కబెట్టే వారు, నవాబులాగా జీవించాలనే కోరిక వారిలో బలవత్తరంగా ఉంది. భారతదేశ రాజ్యాంగ పరిధిలోనే వారి పరిపాలన ప్రత్యేక తెలంగాణాలో సాధ్యమనే వారి కోరిక నేడు తీరే అవకాశం వచ్చిందని గాఢంగా విశ్వసిస్తున్నారు. వీరంతా కూడా రెండు దశాబ్దాలుగా శరవేగంగా అభివృద్ధి చెందిన పక్కనే ఉన్న హైదరాబాద్ భోగభాగ్యాలను వీక్షిస్తున్నారు. విశాల ఆంధ్రప్రదేశ్‌లో ఇవన్నీ సాధ్యం కాదని ప్రత్యేక తెలంగాణాను కోరుతున్నారు. సంక్షిప్తంగా ఈ వర్గాలన్నీ 'లోకవిద్య'లో నష్టపోయిన వారి గురించి ఆలోచన చేయుటంలేదు. పెట్టుబడి మీద ఆధిపత్యం కోసం ప్రత్యేక తెలంగాణాలో అది సాధ్యపడుతుందని వీరు విశ్వసిస్తున్నారు.

**అనావృష్టి కరువుతో ఇతర రాష్ట్రాలకు వలసలు :**

తెలంగాణా ప్రాంతంలో నైసర్గిక స్వరూపం దృష్ట్యా చిన్న నీటి వనరులు అపారం. అంతే గాకుండా కాకతీయుల కాలంనుండి

అసఫ్ జాహీ కాలందాకా అనేక మద్యతరహా, చిన్నతరహా నీటి పథకాలను కడు జాగ్రత్తగా ప్రతి సంవత్సరం కంటికి రెప్పలా కాపాడి స్థానికంగా ఉపాధి కల్పించి ఆహార భద్రత కల్పించడం జరిగింది. అదే కాలంలో బ్రిటిషు పాలనలో వివిధ కారణాలతో మిగతా ప్రాంతాలలో పెద్ద ప్రాజెక్టులు నిర్మాణాలు జరిగాయి. మొదటి ఐదు పంచవర్ష ప్రణాళికలలో నెహ్రూ గారి ఆధ్వర్యంలో హీరాకుడ్, భాక్రానంగల్‌తో సహా నాగార్జున సాగర్ ప్రాజెక్టులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎస్.ఆర్.ఎస్.పి. లాంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగాయి. పోయిన 60 సంవత్సరాలుగా చిన్ననీటి వనరులు చెరువులు, కుంటలు, కత్వాలు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయి. వీటికింద వ్యవసాయదారులు వర్షాభావం, కరువుల వలన కరీంనగర్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ నుండి పెద్ద ఎత్తున ఇతర రాష్ట్రాలకు వలసలు పోయి కూలీలుగా, రిక్షా కార్మికులుగా మారిపోయారు.

**తెలంగాణా రాష్ట్ర సాధనకోసం యువత ఆత్మహత్యలు :**

నూతన ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక విద్య, పాశ్చాత్య ప్రమాణాల మేరకు అనేక ఉద్యోగాలు కల్పించినా, దాన్ని అందుకోలేని తెలంగాణా గ్రామీణ వెనుకబడిన వర్గాలకు చెందిన వృత్తి విద్య నుండి బయటపడిన యువత ప్రస్తుత అభివృద్ధి నమూనాలో స్థానం పొందలేక ఉద్యమ ఉధృతాన్ని చల్లబరచడానికి ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం పై వత్తిడి తేవడానికి కొంతమంది అవకాశవాద రాజకీయ నాయకుల వైఖరికి నిరసనగా విద్యార్థులు, నిరుద్యోగులు, కొంతమంది ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆత్మహత్యల రూపంలో బలిదానాలు చేశారు.

**'లోకవిద్య' కోసం ప్రత్యేక తెలంగాణ కావాలి :**

20వ శతాబ్దపు మొదటిభాగంలో రెండు శతాబ్దాల బ్రిటిషు పాలకులను పారద్రోలి స్వరాజ్య స్థాపనలో గాంధీ గారి నాయకత్వంలో చేసిన ఉద్యమం కూడా ఈ బడుగు వర్గాల గురించే. 1945-48 లో కమ్యూనిష్టుల నాయకత్వంలో తెలంగాణా పోరాటంగానీ, 1956, 1969లలో జరిగిన తెలంగాణా పోరాటంగాని వృత్తి విద్యాధరులకు గౌరవప్రదమైన జీవన కోసం సాగిన పోరాటాలే. ఈ ప్రాంత ప్రజల సాంఘిక, సాంస్కృతిక విలువలు, ప్రత్యేక తెలంగాణా గుర్తింపు, మన ప్రజాతంత్ర దేశంలో పూర్తి స్థాయిలో యువత అంతా వారి శక్తి మేరకు పాలుపంచుకోవాలని నూతన ఆర్థిక వ్యవస్థలో 'లోకవిద్య ప్రపంచం'లో గౌరవ ప్రదమైన జీవితాన్ని గడపాలని కోరుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. తరతరాల వృత్తి విద్యలకు అంకితమైన వారినందర్నీ వెనుకబడిన వర్గాలని, నూతన ఉత్పత్తి వినిమయ విధానాలు గొప్పవని చేసే దుష్ప్రభావాన్ని తిప్పికొట్టి సామాజికపరమైన లోకవిద్యలోనే గౌరవప్రదమైన జీవితం గడపవచ్చని ప్రజలను, యువతను చైతన్యం పరచవలసిన బాధ్యత మనదే. సామాజిక పరంగా ఆలోచించకుండా ఏవిధంగానైనా సరే ఒక వ్యక్తి ధనికుడవడానికి అవకాశం యిచ్చే యీ నూతన ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్ని ఉద్యమ నిర్మాణకారులందరూ ఆలోచనలో వెనుకబడిన వారికి నొక్కి చెప్పవలసిన బాధ్యత ప్రతీ తెలంగాణా ఉద్యమకారుడిపైన ఉన్నది. మన సంస్కృతి మన ఆచార వ్యవహారాలను ఇతరుల సంస్కృతి ఆచార వ్యవహారాల కంటే ఏమాత్రం తీసిపోవని ప్రతి తెలంగాణా వాది కోరుకోవాలి. ప్రత్యేక తెలంగాణాలో ముందు తరాల వారికోసం సామాజిక పరంగా మనమేమి చెయ్యాలనే ఆలోచన సమగ్ర గ్రామీణాభివృద్ధిలోనే సంపూర్ణ స్వరాజ్యం అనే భావన ఈ ఉద్యమానికి ఊపిరికావాలి.

**ప్రపంచీకరణలో తెలంగాణా :**

1956, 69 ఉద్యమాల కాలంనాటి పరిస్థితులు నేడు ప్రపంచీకరణ నేపథ్యంలో పెను మార్పులకు గురయ్యాయి. ఈ రోజు సమాచార విప్లవం, విషయ పరిగ్రహణ మరియు పంపక ప్రక్రియ క్షణాలలో జరిగిపోతున్నాయి. ఈనాటి ఉత్పత్తి విధానం, సేవలందించే విధానం, చదువు రంగాలలో తీవ్ర పోటీ నెలకొంది. ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఇంకొక రాష్ట్రం ఏర్పడి వ్యక్తులు కుత్తుకలు కోసుకునే కొత్త రాష్ట్రం స్థానే అత్యంత ఉన్నత మానవ విలువలతో కూడిన సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమం సాగాలి. గుమస్తాలను, కార్మికులను తయారుచేసే వ్యవస్థ స్థానే మన కాళ్ళమీద మనం నిలబడ గలిగే నూతన విద్యావ్యవస్థ నిర్మాణం జరగాలి. పెద్ద పెట్టుబడులతో అనేక వేలమంది కార్మికులతో పెద్ద ఎత్తున పదేపదే ఉత్పత్తి చేసి ప్రపంచంలో ఎక్కడైనా అమ్ముకునే ఉత్పత్తి వినిమయ పద్ధతులస్థానే, స్థానిక అవసరాల మేరకు స్థానికంగానే తయారు చేయడం, స్థానిక వస్తువులనే మంచి ధర చెల్లించి, స్థానిక పరిశ్రమలు ప్రోత్సహించే అయ్యే ప్రత్యేక తెలంగాణా కోరాలి. భాష, కళ, భావ వ్యక్తీకరణలకు ప్రస్తుత చదువులో స్థానం లేదు. లెక్కలు, సైన్సే రాజ్యం చేస్తున్నాయి. విలువలే లేని లెక్కలు, సైన్సు స్థానే విలువలతో కూడిన సమాజ నిర్మాణం జరగాలి. తెలంగాణానే నడిపిస్తున్న హైదరాబాద్‌ను సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో అభివృద్ధి చెందుతున్న మారుమూల ప్రాంతాలకు విస్తరించటానికి హైదరాబాద్ ఉపయోగపడాలి. ఎంత ప్రజా ఉద్యమమైనా సమగ్ర సంపూర్ణ గ్రామ అభివృద్ధి ప్రణాళిక లేకపోతే ఎక్కువ కాలం మన జాలదని గుర్తించాలి. గ్రామీణ ప్రాంత ప్రజలు వారి ప్రాంతాల్లోనే ఆర్థికంగా పరిపుష్టం చెందే ఉత్పత్తి పద్ధతులు లోకవిద్యను పరిపుష్టం చేయటానికి తీవ్ర పరిశోధనలు, కుటుంబ, గ్రామ, కుల, ప్రాంతాల కతీతంగా నిర్మించటానికి పరిశోధనలు విస్తృతంగా జరగాలి. ఇటువంటి పరిశోధనలకు రాష్ట్రం చిన్నదైతే ప్రజలకు దగ్గరగా ప్రతీ ఆలోచనా పరుడు తెలంగాణా ప్రజల వనరులు, శక్తులు, సమీక్షించి లోకవిద్యాధరులందరికి ఏకీకృత సమాజ నిర్మాణంలో ఉపయోగపడేలా ఒక గూడు అల్లి నూతన పద్ధతితో ఎటువంటి దోపిడి లేని తెలంగాణా నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

**డా॥ బి. కృష్ణరాజులు**

**జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.**

# అభివృద్ధి చేసిన కొత్త విత్తనాలపై సంపూర్ణ హక్కుల కోసం కార్పోరేట్ రంగంతో చిన్న ఉత్పతిదారుల పోరాటం

డబ్బయివ దశకం నుండి మేలైన విత్తనాభివృద్ధి కోసం భారతదేశంలో ప్రభుత్వ రంగంలో అనేక సంస్థలను ఏర్పాటు చేసి పుష్టికరమైన, రుచికరమైన, ఆరోగ్యకరమైన వంగడాలను అభివృద్ధి చేసేవారు. హరిత విప్లవంతో అంతర్జాతీయ కంపెనీలు హైబ్రీడ్ విత్తనాలను ఎనభైవ దశకం నుండి మొదలుపెట్టాయి. ఈ వంగడాలన్నీ విపరీతమైన లాభాలను కొద్దికాలం రైతులకు యిచ్చినా ఈ పంటలకు కావలసిన రసాయినిక ఎరువులు, రసాయనిక పురుగుమందులు, పాతాళంలో నుంచి లాగైనా సరే కావలసిన నీరు సమృద్ధిగా వాడటంతో లాభాలు తగ్గుముఖం పట్టాయి. పెట్టుబడులు పెరిగాయి. దానికి తోడు వ్యవసాయ పంటల ధరలు నిలకడగా కొద్ది రోజులున్నా యిప్పుడు పాతాళానికి పడిపోయాయి. యిదే సమయంలో భారత ప్రభుత్వం విత్తనాల పేటెంట్ హక్కుల కోసం అంతర్జాతీయ పెద్ద కంపెనీలకు మాత్రమే హక్కులు కల్పిస్తూ చేయటానికి ఉద్దేశించిన చట్టాన్ని కొద్దికాలం వాయిదా వేసింది. చిన్న, మధ్యతరగతి కంపెనీలకు కాస్త గాలిపీల్చుకున్నా భవిష్యత్ శూన్యంగా కనబడుతోంది. కొత్త పరిశోధనల వలన ఉత్పత్తి చేసిన వంగడాలకు పేటెంట్ హక్కులు పొంది 500 నుండి 5000 శాతం దాకా రాయల్టీ పేరుతో విత్తనాల మీద హక్కులు పొందే ఈ అవకాశాలను కనీసం కొన్ని విత్తనాల వరకైనా చిరు, మధ్యతరగతి కంపెనీలకు యివ్వాలని వీరు కోరుతున్నారు. హైబ్రీడ్ విత్తనాలు జన్యుమార్పిడి విత్తనాలు రూ. 8,000 కోట్ల రూపాయల టర్నోవర్ కలిగిన విత్తనాల మార్కెట్టు రంగంలో నాలుగు, ఐదు కంపెనీలు 75 నుండి 85 శాతం మార్కెట్టును కైవసం చేసుకున్నాయి. మూడు వందలపైగా ఉన్న చిరు, మాధ్యమిక విత్తనాభివృద్ధి సంస్థలు మార్కెట్లో 15శాతం మాత్రమే అనుభవిస్తున్నాయి. అసలే దరిద్రం తాండవిస్తున్న రైతుల నుండి రాయల్టీ పేరుతో పెద్ద కంపెనీలకు లాభాలార్జించి పెట్టడమేనని, ఆంధ్రప్రదేశ్ చిన్న, మధ్య విత్తన ఉత్పత్తి దారుల సంఘం ఆరోపిస్తోంది.

ఈ సంఘం వారు కొత్తగా అభివృద్ధి చేసిన వంగడాలలోని సాంకేతిక నైపుణ్యాన్ని చిన్న మధ్యతరగతి కంపెనీలకు కేటాయించ వలసిందిగా కోరుతున్నారు. కుటీర చిన్న పరిశ్రమలను చేనేత రంగానికి యిచ్చిన విధంగానే కొంత మేర యీ రంగానికి కూడా మార్కెట్లో భాగాన్ని కేటాయించాలనే షరతు విధించాలని కోరుతున్నాయి. యిలా కాని పక్షంలో చిన్న మధ్యతరగతి విత్తనాభివృద్ధి సంస్థలన్నీ బహుళజాతి కంపెనీలు కబళించి వేస్తాయన్న భయాన్ని, ఆందోళనను వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ప్రతిపాదిత కొత్త చట్టం పెద్ద పెట్టుబడులతో పరిశోధనలు చేసి చిన్న పెట్టుబడితో విత్తనాలను అభివృద్ధి చేసి విపరీతంగా రైతులను దోచే బహుళజాతి కంపెనీలకు మాత్రమే ఉపయోగించే విత్తన బిల్లు కోసం చిన్న మధ్య తరగతి ఉత్పత్తిదారుల సంఘంతో రైతులు పని చెయ్యాలనే కోరిక వెలిబుచ్చారు. దేశవాళీ విత్తనాలను, స్థానిక వాతావరణ పరిస్థితులలో, తక్కువ పెట్టుబడులతో, నష్ట నివారణకు రైతులు స్థానికంగా తయారయ్యే విత్తనాలను ఉపయోగించటంతో పాటు, ఎక్కడికక్కడ స్థానిక వనరులతో; రసాయనిక ఎరువులు అక్కరలేని, పురుగుల మందులు అక్కరలేని; తక్కువ నీటితో వ్యవసాయ దారులను వ్యాధిగ్రస్తులు గాకుండా చేసే; పౌష్టికాహారం స్థానికంగా రైతులు ఏర్పాటు చేసుకోవడమే దీనికి ప్రత్యామ్నాయమని 'లోకవిద్య ప్రపంచం' ప్రగాఢంగా విశ్వసిస్తున్నది.

**కె.వి. కూర్మనాథ్ గారి వ్యాసానికి ఆధారంగా ఎ. అప్పారావు రిపోర్టు**

**జ్ఞానం లాభాలకోసం కాదు.**

**జ్ఞానం లాభాపేక్ష కోసం పరిశ్రమ కారాదు**

**విద్య అంటే సమాజంలో అసమానతలను తొలగించేది.**

**వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.**

(1వ పేజి తరువాత)

సంక్షేమ ప్రభుత్వంగా చెలామణి అయ్యే ఏ ప్రభుత్వమూ ప్రస్తుత బాలల దుస్థితిని విస్మరించకూడదు- యుద్ధ ప్రాతిపదికన పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నిద్రమత్తులో జోగుతున్న అధికార యంత్రాంగాన్ని నిద్రలేపి కార్యోన్ముఖుల్ని చేయాలి. వివిధ ప్రోగ్రాముల క్రింద విడుదల చేనున్న నిధులు సక్రమంగా వినియోగమయేట్లు చర్యలు తీసికోవాలి. బడ్జెట్‌లో ప్రవేశపెట్టని, అత్యవసర ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటు సభ్యులకు కేటాయించిన కోట్ల రూపాయిలను స్వచ్ఛంద సంస్థల ద్వారా పేదగర్భిణి, పసిబిడ్డల ఆహార భద్రతకు వినియోగించే చర్యలు చేపట్టాలి. రాగి, జొన్న, సజ్జలాంటి అత్యధిక పోషక విలువలున్న ఆహార ధాన్యాల వాడక ఆవశ్యకతను ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు అందించాలి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పై చెప్పిన పంటలను పండించే ఏర్పాటు చేయాలి. 'నందిఫౌండేషన్' జరిపిన సర్వేల లాంటివి మిగతా రాష్ట్రాలలో కూడా స్వచ్ఛంద సంస్థలచే జరిపించాలి.

ఏ ప్రభుత్వం తమ భావిభారత పౌరులు బలహీనులుగా, మందబుద్ధులుగా, మరుగుజ్జులుగా ఉండాలని కోరుకోదు- సమస్యకు పరిష్కారం 'మొసలికన్నీరు' కాదు- అందుకు కావలసినది ధృఢ చిత్తం - సంకల్ప దీక్ష

**ఐ. నాగేశ్వరరావు**

**జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.**

**జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.**

**అన్ని రకాల విద్యలు, వృత్తులు సమానమే**

**జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదు. ఇతరులను దోచుకోవటానికి పనికొచ్చేది జ్ఞానం కాదు.**

**"లోకవిద్య ప్రపంచం" చదవండి, చదివించండి, చందాదారులుగా చేరండి**

# ہندوستان اور اسکی عوام کی گربت- پہلا حصہ

آج ہندوستان کو آزاد ہوے تکریبن باستھ سال ہوے ہیں اسکے بوزود چاروں طرف گربت ہی گربت دیکھنے کو ملتی ہے! اسکی وضاحت پر کیا کبھی اپنے گور فرمایا ہے ؟ اگر نہیں تو ایے اس مددھے پے کچھ خیالات ہم اس لیکھ میں پیشہ کرتے ہیں !

اس گربت اور لاچاری کی ایک خاص بات یہ ہے کی یہ کسی مجحب یا جاتی کے آپسی

اختلاف کو نہیں مانتی اسلیے سبکو اپنی گرفتہ میں رکھی ہے! اس مفلسی کی وجہ خدا بھگوان یا گوڈ کی خویش نہیں ہو سکتی کیونکیہ وہ اپنے بندوں کے لیے جلّت بھری زندگی کیوں مکرر کریگا ؟ جس بنانے والے نے اتنی حسین کدرت کو وجود میں لایا ہے وہ انساں کی زندگی اتنی بدصورت کیونکر مکرر کریگا ؟ اسلیے اسمے کویی شک کی گنجایش نہیں کی اس دردناک زندگی کا زوابدہ صرف انساں ہی ہے ! ملک میں بہت بڑے پیمانے پے پاۓ جانے والی مفلسی کی وجہ ہر وقت بڑتی آبادی بتایا گیا ہے ! اسے سراسر گلت وجہ اسلیے کہ سکتے ہیں کیونکیہ باستھ سال پہلے کدرتی وسیلہ اور آبادی کے بیچ کی نِسبت آج کے مکابلے بہت زیادہ تھیں پر ہر جگہ ریشہ دار مفلسی۔ تنگ حالی کا اختتام کرنے کے لیے کوئی کوشش نہ کی گیئ !

آزادی ملنے پر جو کچھ ہندوستان کی عوام کو وراثت میں ملا وہ تھی بڑے تیداد میں ہَر جَگہ موجُود بیروزگار اور دلودماگ سے مریض آبادی! یہ انگرےزوں کی ۲۰۰ سال کی لوٹ اور تباہی کا نتیزا تھا ! ایسی صورت حال کو بدلنے کا جو ایک ہی ایک تریکا تھا جو کدرتی وسیلہ اور لوگوں میں موزود ہنر کی تاکت پے روجگار کے تریکے وجود میں لانے کا تھا! لیکن ایسا نہیں ہوا! اسکے مقابلہ انگرےزی حکمرانی کے انداز کو چالو رکھتے ہوے عوام کی ضرورتوں کو لگاتار سالبرصال نظرانداز کیا گیا! اس وجہ سے بیروزگاری بڑتی گی جسسے آبادی میں اضافہ ہوتا گیا! کیونکیہ مفلسی کی وجہ بڑتی آبادی

نہیں بلکہ مفلسی کی وجہ سے آبادی بڑتی ہیں! لیکن بد نیت سیاسی قیادت بڑتی آبادی کو عوام کی دردناک زندگی کا سبب بتاتے چلے آرہے ہیں!

کدرتی وسیلہ کا استمال عوام کے فایدے کے لیے نہ کرتے ہوے انکو اس وقت موجود صنعت کار کے حوالے بہت ہی سستے دھروں پے کر دیا گیا! اتنا ہیں نہیں بلکہ کومی خزانہ کے سال بھر کا خرچہ بھی انہی کے مطابق تجویز کیا گیا! آج کے روز ان صنعت کاروں کی گنتی میں بہت اضافہ ہوا ہے اور آج بھی کومی خزانہ انپر لوٹایا جا رہا ہے! انسے باتچیت کئے بگیر سالانہ موازنہ ۔ بجٹ دیش کی عوام کے لیے اعلان نہیں ہوتا! کیا صرف اس تپکے کی ضرورتیں پورا کرنا ہی مرکزی سرکار کی ذمے داری ہے؟ اگر ایسا ہے تو باکی کروڑوں کی تیداد میں بسی عوام کی جواب دہی کسکی ہے ؟ دیش کی کدرتی اور انسانی وسیلہ پے ہر ایک ہندوستانی کا برابر کا حق ہے اسلیے یہ ہر سیاسی جماعت کی بنی سرکار کا فرض بنتا ہے کہ وہ ان سب وسیلہ کو اس ترہ سے استمال میں لیے جسسے تَمام آبادی کارگر ثابت ہو پاۓ اور اپنی اپنی محنت کے سبب با عزت زندگی بسر کریں! لیکن ایسی سوچ کسی بھی سیاسی جماعت کی نہیں ہے!

**کیا ہندوستان نے ترقی کی ہے ؟**

ترقی کے نام پرعوام سے اکثر یہ کہا جاتا ہے کہ ۱۹۴۷ میں ہمارے دیش میں سوئی دھاگہ تک نہیں بنتا تھا اور اب یہاں کیی کسم کی صنعتی پیداوار ہوتی ہیں جنمے بجلیگرو کے لیے بڑی بڑی مشینے ، دو اور چار پہئے والی کیی کسم کی گاڑیاں، ریل گاڑیوں کے ڈبے اور انجن وگیرہ شامل ہیں! اس دیش میں انگرےزی دواخانے اور اسپتال ، امریکہ اور یورپ جیسے دیشو میں پایے جانے والے اسکول اور کالز، ان دیشو میں جیسی بنی بڑی بڑی عمارتیں اور ایسا ہی بہت کچھ دیش کی ترکی کا ثبوت ہے! آج کل تو کمپیوٹر اور اسسے جڑے روزگار کو دیش کی ترکی کا بہت عُمده ثبوت پیش کیا جا رہا ہے! لیکن ان سب روزگارو سے دیش کی صرف ۲۰ فیصد آبادی جڑی ہے اور باکی کی ۸۰ فی صد آبادی مفلسی میں زندگی گجر کر رہی ہے! اسلیے دیش کی ترقی کا اعلان کرنا کسی بھی نظریے سے سہی نہیں ہے! یہ ۸۰ فی صد آبادی کن کن تپکو کی بنی ہے ؟

**ہندوستان کی پہچان ہے لوکودھیا (عوامی علم ):**

اس ۸۰ فی صد آبادی کے پاس آج بھی دیش کی (دیسی) تہذیب اور دنیایٔ نظریے کی ملکیت ہیں! انکی دنیا ۲۰ فی صد آبادی کے حِصّہ سے ہر رنگ میں الگ ہے! انکے پاس علم اور ہنر مُکَمَل ہے لیکن آزادی کے بعد انکے علم اور ہنر کو عزتدار نہیں مانا گیا اور قبول نہیں کیا گیا! انہونے علم اور ہنر کسی سکول، کالج یا دانِش گاہ میں نہیں پایا یہ تو پُشتو سے چلا آرہا ہے! اسے لوکودھیا (عوامی علم ) کہنا سہی ہوگا کیونکیہ یہ سماج میں رہتے حاصل کی جاتی ہے اور اسکا استعمال بھی سماج کی ضرورتو کو پورا کرنے کے لیے ہوتا ہے! ایسا صاحِبِ عِلم اپنے خاندان سے غیر وابستہ نہیں ہوتا اور انکے ساتھ ملکر زندگی بسر کرتا ہے! ایسے باشندے ہیں کسان، جولاہے، آدیواسی، لوہار، ترکھان، نمک بنانے والے، کمہار، مچھیرے، چھوٹے چھوٹے خُردہ فروش، گوالے، حکیم، دھات کا کام کرنے والے ؛ یہ سب آزادی کے بعد کی انکشاف کی نظم و نسق کے شکار ہیں! جب تک انکی زندگی میں سُدھار نہیں ہوگا تب تک دیش کی ترکی کا سوال لازواب رہیگا!



దుబ్బాక, మెదక్ జి॥లో "లోకవిద్య ప్రపంచం" రెండవ సంచికను ఆవిష్కరిస్తున్న శ్రీ పి. భద్రయ్య యం.ఇ.ఓ (రిటైర్డ్)



జనవరి 16-2012న రెండో సంచిక ఆవిష్కరణ సందర్భంగా హాజరైన స్థానికులతో ఎడిటర్

BOOK - POST PRINTED MATTER
FEBRUARY 01. 2012

To

______________________

______________________

______________________

______________________

ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
Loka Vidya Prapancham
D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060. Ph : 040-24152155
e-mail : tnrkoundinyasa@yahoo.com

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060.